ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.04.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్ శాసన సభ ఎన్నికల రెండో విడతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రచారం జరుపుతారు.
2. పశ్చిమ బెంగాల్ లో ఎన్నికలు శాంతియుతంగా జరగడంలో ఎన్నికల కమీషన్, కేంద్ర సాయుధ బలగాల పాత్ర కీలకమని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అన్నారు.
3. దేశంలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు 2025-26 సంవత్సరంలో ప్రభుత్వం 7981 కోట్ల రూపాయల విద్యా సహాయం అందించింది.
4. ఐపీఎల్ క్రికెట్ లో ఈరోజు బెంగళూరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.

---------------------------------------------------

**DAY WB- CAMPAIGNING**

పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఆయన ఈ ఉదయం దమ్‌దమ్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు, ఆ తర్వాత బారుయిపూర్‌లో జరిగే మరో ర్యాలీలో పాల్గొంటారు. కేంద్ర హోంమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా కూడా ఈ ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. ఆయన ఈ మధ్యాహ్నం హింగల్‌గంజ్, కొన్నగర్‌లోని లేబుఖాలీ మైదానంలో జరిగే బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం జగద్దల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆత్‌పూర్ ఈఎస్డీ గేట్ వద్ద రోడ్‌షో నిర్వహించనున్నారు. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భవానీపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించనుండగా, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఈరోజు

హౌరా, దక్షిణ 24 పరగణాలలోని పలు చోట్ల ఎన్నికల సమావేశాలు, రోడ్‌షోలలో పాల్గొంటారు.

**NSD**

------------------------

**AMIT SHAH-WB**

పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముగిసిన నేపథ్యంలో, తమ పార్టీ అద్భుతమైన ప్రదర్శన దిశగా సాగుతోందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ధీమా వ్యక్తం చేశారు. కోల్‌కతాలోని న్యూటౌన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మొదటి దశలో పోలింగ్ జరిగిన 152 స్థానాల్లో బీజేపీ 110 కంటే ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా కృషి చేసిన కేంద్ర ఎన్నికల సంఘానికి, భద్రతా బలగాలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ నిష్క్రమణ ఖాయమని, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తొలి విడతలో 92 శాతానికి పైగా ఓటింగ్ నమోదు కావడం పట్ల ఓటర్లను అభినందించిన అమిత్ షా, ఇది ప్రజాస్వామ్యానికి సానుకూల సంకేతమని అభివర్ణించారు.

**S/B – AMIT SHAH**

**NSD**

------------------------

**REV. POLL PERCENTAGE**

నిన్న జరిగిన తొలి విడత అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ 92.72 శాతం ఓటింగ్ నమోదు చేసి రికార్డు సృష్టించగా, తమిళనాడులో మునుపెన్నడూ లేని విధంగా 85.14 శాతం ఓటింగ్ నమోదైంది. పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశలో 152 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగగా, 234 మంది సభ్యుల తమిళనాడు అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ పూర్తయింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో నమోదైన ఓటింగ్ శాతం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రంలోనే "అత్యధికం" అని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. బెంగాల్‌లో భారీగా నమోదైన ఈ ఓటింగ్ శాతాన్ని "మార్పు కోసం వచ్చిన అఖండ తీర్పు"గా

అభివర్ణించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఓట్ల లెక్కింపు జరిగే మే 4వ తేదీ పశ్చిమ బెంగాల్‌లోని "తృణమూల్ కాంగ్రెస్ 15 ఏళ్ల సిండికేట్ వ్యవస్థ   మహా జంగిల్ రాజ్" అంతానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. పోలింగ్ ముగిసిన తర్వాత నిఘా కెమెరాలు   వీడియో డేటాను నిర్వహించడానికి సంబంధించి ఎన్నికల సంఘం కఠినమైన నిబంధనలను రూపొందించింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, పోలింగ్ బూత్ కెమెరాలలో ఉపయోగించిన ఎస్‌డి (SD) కార్డులను ఓటింగ్ ముగిసిన వెంటనే తొలగించకూడదు. వాటిని కేటాయించిన డేటా కలెక్షన్ అండ్ రిసీవింగ్ సెంటర్‌లో, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలో మాత్రమే తొలగించాల్సి ఉంటుంది. పోలింగ్ సమయంలో రికార్డ్ చేసిన మొత్తం వీడియో ఫుటేజీని సురక్షితంగా   క్రమపద్ధతిలో భద్రపరచాలి.

**NSD**

**------------------------**

**WB – CEO**

పశ్చిమ బెంగాల్ తొలి విడత ఎన్నికల్లో ఓటర్లు ఎటువంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఓటు వేసిన అనంతరం వారు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. మొదటి దశలో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైందని, తుది గణాంకాలు త్వరలోనే వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల లోపల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ఎక్కడా కూడా పోలింగ్‌కు అంతరాయం కలగలేదని అగర్వాల్ స్పష్టం చేశారు. వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేశాయని, అవసరమైన చోట్ల జనరేటర్లు  సిమ్ ఆధారిత కెమెరాలను ఉపయోగించినట్లు ఆయన వెల్లడించారు.

**NSD**

**------------------------**

**Samrat Choudhary**

బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఈరోజు రాష్ట్ర అసెంబ్లీలో ఒక రోజు ప్రత్యేక సమావేశాల

సందర్భంగా విశ్వాస తీర్మానాన్ని కోరనున్నారు. అసెంబ్లీ సెక్రటేరియట్ జారీ చేసిన అధికారిక నోటిఫికేషన్ ప్రకారం, ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుంది, ఆ సమయంలో ముఖ్యమంత్రి విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతారు. సామ్రాట్ చౌదరి ఏప్రిల్ 15న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, తదుపరి నిబంధనల ప్రకారం ఆయన రాష్ట్ర అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకోవాల్సి ఉంది.

**NSD**

------------------------

**RSS HOSABALE**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) భారతీయ సాంస్కృతిక నాగరికత విలువలపై ఆధారపడిన ఒక స్వచ్ఛంద ఉద్యమమని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే అభివర్ణించారు. వాషింగ్టన్ డీసీలో హడ్సన్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన 'న్యూ ఇండియా కాన్ఫరెన్స్'లో జరిగిన ముఖాముఖిలో పాల్గొన్న ఆయన.. హిందూ గుర్తింపును మతపరమైనదిగా కాకుండా నాగరికతకు సంబంధించినదిగా ఆర్ఎస్ఎస్ భావిస్తుందని పేర్కొన్నారు. సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం, సేవా దృక్పథాన్ని అలవర్చడం జీవన విలువలను పెంపొందించడం కోసం ఆర్ఎస్ఎస్ ప్రతిరోజు సుమారు 83 వేల సమావేశాలను నిర్వహిస్తోందని ఆయన తెలిపారు.

**NSD**

------------------------

షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల విద్యాభివృద్ధి సాధికారత కోసం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం 75 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఏడు వేల 981 కోట్ల రూపాయలకు పైగా నిధులను పంపిణీ చేసింది. సామాజిక న్యాయం సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. నిర్దేశిత సంక్షేమ పథకాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు కలుపుకొని పోయే అభివృద్ధి సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గాలకు చెందిన వెనుకబడిన విద్యార్థుల విద్యా సాధికారతపై దృష్టి సారించి తమ శాఖ అనేక పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ఓబీసీలు,

వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు, పారిశుధ్య కార్మికులు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (EWS) అభివృద్ధి కోసం వివిధ చట్టాలు సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

**NSD**

**------------------------**

**UNGA PRESIDENT-INDIA VISIT**

యునైటెడ్ నేషన్స్ సర్వప్రతినిధి సభ అధ్యక్షురాలు అన్నలెనా బేర్‌బాక్ వచ్చే వారం భారతదేశాన్ని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ఆమె ప్రభుత్వ అధికారులతో పలు ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొంటారు.

**NSD**

**------------------------**

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా దేశ విదేశాల్లోని ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. ఇది ఈ నెలవారీ రేడియో కార్యక్రమం యొక్క 133వ ఎపిసోడ్. ఈ కార్యక్రమం ఆకాశవాణి దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, అలాగే ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్ న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం చేయబడుతుంది. దీనితో పాటు ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పిఎంఓ (PMO) సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం కానుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఆకాశవాణి ప్రాంతీయ భాషలలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది.

**NSD**

**------------------------**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో గత రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ 103 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈరోజు రాత్రి 7.30 గంటలకు బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.

**NSD**

**------------------------**

**NEELAM DP-I 24.04.2026**
**DAY WB- CAMPAIGNING**

Prime Minister and senior BJP leader Narendra Modi is campaigning in West Bengal today for the ongoing Assembly elections. He will address a public meeting at Dumdum this morning, followed by another rally at Baruipur. Union Home Minister and senior BJP leader Amit Shah is also taking part in the campaign. This afternoon, he will address a public meeting at Lebukhali Maidan in Hingalganj and Konnagar. Later in the evening, he is scheduled to hold a roadshow at Aatpur ESD Gate in Jagaddal Assembly constituency.

Trinamool Congress supremo Mamata Banerjee will hold campaign in Bhabanipur while Abhishek Banerjee, General Secretary of the Trinamool Congress, will hold election meetings and roadshows at several places in Howrah and South 24 Parganas today.

**SANDIPON DASGUPTA/KOLKATA/MAIL/1041 HRS.**

**SHUKLA MP-II 24.04.2026**
**IPL**

In IPL Cricket, Chennai Super Kings defeated Mumbai Indians by 103 runs at Wankhede Stadium in Mumbai last night. Chasing 208 runs for victory, Mumbai Indians were all out for just 104 in 19 overs. Earlier, put into bat, Chennai Super Kings piled up a mammoth total of 207 runs for 6 in stipulated 20 overs. For Chennai Super Kings, Sanju Samson contributed dazzling unbeaten 101 runs off 54 balls, while Akeal Hosein picked up 4 wickets by giving away just 17 runs. Tilak Varma scored 37 off 29 while AM Ghazanfar and Ashwani Kumar picked up 2 wickets each for Mumbai Indians.

Sanju Samson was adjudged player of the match.

Today, Royal Challengers Bengaluru will take on Gujarat Titans at M Chinnaswamy Stadium in Bengaluru at 7.30 PM.

**BIMAL/CB/NET/0415**

**SHUKLA :: JAIRAJ MP-I 24.04.2026**

**WB - CEO**

West Bengal's Chief Electoral Officer Manoj Kumar Agarwal said in the first phase of polling in West Bengal voters cast their votes fearlessly and were happy after exercising their franchise. He informed that more than ninety per cent polling has been recorded and final data will be available later. Mr Agarwal said no untoward incidents took place inside any polling booth and polling was not disrupted for a long time anywhere. He added that webcasting arrangements were fully effective, with generators and SIM-based cameras used wherever required. Referring to the Pingla incident, he says a decision on repoll may be taken if any discrepancy is found in the report, but at present there is no such possibility.

Meanwhile, State Police nodal officer Anand Kumar informed forty-one people have been arrested in connection with poll-related incidents so far. He adds that five hundred seventy people were taken into preventive custody yesterday.

**SANDIPON DASGUPTA AND AVIRUP BHATTACHARYA/**
**KOLKATA/MAIL/0754**

**NEELAM DP-I 24-04-2026**

**GOVT - SC EMPOWERNMENT**

The government has disbursed over seven thousand 981 crore rupees to more than 75 lakh Scheduled Caste students in 2025-26 to support their education and empowerment. Social Justice and Empowerment Minister Dr. Virendra Kumar said, the government is committed to ensuring inclusive development and social justice for all sections of society through targeted interventions and welfare initiatives. He said, the Department of Social Justice and Empowerment is implementing a range of schemes focused on the educational empowerment of marginalised students belonging to the Scheduled Castes.

The Minister said that the department oversees the implementation of various Acts and welfare schemes aimed at the upliftment of diverse sections of society, including OBCs, senior citizens, transgender persons, manual scavengers, sanitation workers and Economically Weaker Sections. Dr Kumar highlighted that the expenditure under SC welfare schemes has shown a consistent positive growth with an upward trend, with a 21 per

cent increase under the Pre Matric Scholarship Scheme for SCs and Others.

**<><>DIPENDRA/1058**

**NEELAM DP-I**

**24.04.2026**

**AMIT SHAH-WB**

**In West Bengal, senior BJP leader and Union Home Minister Amit Shah today claimed that his party is headed for a strong performance after the first phase of Assembly election polling. Addressing a press conference at New Town in Kolkata, he said the BJP is likely to win more than 110 of the 152 seats that went to polls in the first phase.** He thanked Election Commission, security forces for ensuring free and fair polls. The BJP leader said, TMC's exit is imminent adding that BJP is going to form govt with absolute majority. **He also congratulated voters for recording more than 92 per cent turnout in the first phase, describing it as a positive sign for democracy. The BJP leader praised the role of Central forces, the Election Commission and state police for peaceful polling. He alleged that people had voted in a fear-free atmosphere this time and said the mandate would favour development and change in West Bengal.**

**<<<>>> Sandipon Dasgupta/ Kolkata/PTI/ 1152**

**NEELAM DP-I**

**24.04.2026**

**RSS HOSABALE**

Rashtriya Swayamsevak Sangh (RSS) General Secretary Dattatreya Hosabale has described the RSS as a volunteer-driven movement rooted in India’s cultural and civilizational ethos. Speaking at an interactive session at the New India Conference organized by the Hudson Institute in Washington DC, Mr Hosabale said that the RSS views Hindu identity as a civilizational and not a religious identity.

Mr Hosabale added that RSS holds about 83 thousand daily meetings to instil a sense of service and inculcate life values aimed at promoting social harmony. The RSS leader said cultural values and modernisation are not necessarily contradictory and can coexist. He emphasized that the coexistence of culture and modernity has been visible in several societies in

recent decades.

Highlighting the Hindu culture, Mr Hosabale said that Hindu philosophy and culture view the whole world as one family and do not endorse supremacy.

**<><>BHANU/DIPENDRA/1157**

**Samrat Choudhary**

Bihar Chief Minister Samrat Choudhary will seek a vote of confidence in the state assembly today, during a special one-day session. According to an official notification issued by the Assembly Secretariat, the session will commence at 11 am, during which the Chief Minister will move the confidence motion.

All ministers and legislators have been asked by their respective parties to remain present in the House for the proceedings. Samrat Choudhary took an oath as chief minister on April 15, following which he had to seek a vote of confidence in the state assembly.

**UNGA PRESIDENT-INDIA VISIT**

President of the UN General Assembly (UNGA) Annalena Baerbock will visit India next week and hold several bilateral meetings with government officials.  Her spokesperson La Neice Collins said that President of the 80th session of the UNGA, Baerbock will undertake official travel to New Delhi and Beijing next week. Collins said Baerbock is travelling at the invitation of the governments of India and China.

During her visit to India, Baerbock will hold multiple bilateral meetings with various government officials and also meet the UN country team in India led by UN Resident Coordinator Stefan Priesner. This will be Baerbock's first visit to India in her capacity as President of the UNGA. She had previously travelled to the country when she served as Germany's foreign minister. In February, UN Secretary-General Antonio Guterres visited India to attend the AI Impact Summit in New Delhi.

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 133rd episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**REV. POLL PERCENTAGE**

West Bengal registered a record voter turnout of 92.72 per cent in the first phase of assembly polls yesterday, while Tamil Nadu recorded unprecedented voting of 85.14 per cent. In the first phase, 152 constituencies in West Bengal went to polls, while voting for the 234-member Tamil Nadu assembly was held in one go. Chief Election Commissioner Gyanesh Kumar said the voter turnout in the first phase of the West Bengal assembly polls was the state’s "highest-ever percentage since Independence".

Terming the massive voter turnout in Bengal "an overwhelming mandate for change," Prime Minister Narendra Modi said that May 4, when votes will be counted, would mark the "expiry" of the "TMC's 15-year-old syndicate system and maha jungle raj" in West Bengal.

The second phase for the remaining 142 of 294 seats in West Bengal will be held on April 29. The counting for all four states and one Union Territory-Kerala, Assam, West Bengal, Tamil Nadu and Puducherry-will be on May 4.

Union Home Minister Amit Shah, who is camping in West Bengal, visited the BJP’s election control room at Salt Lake during polling hours and reviewed the situation with party leaders.